# దేశవ్యాప్తంగా 10 కోట్ల సభ్యత్వాలే లక్ష్యం

- తెలంగాణలో ప్రక్రియ వేగంగా జరుగుతున్నది
- 25, 26న ప్రత్యేక డ్రైవ్ చేపడతాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్


మాట్లాడుతున్న బండి సంజయ్ కుమార్

విద్యానగర్, సెప్టెంబర్ 22 : మెంబర్ షిప్ అభ్యాన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా 10 కోట్ల సభ్యత్వాలు నమోదు చేయాలనే లక్ష్యంతో బీజేపీ అధిష్ఠానం ముందుకుసాగుతున్నదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి నాయకత్వంలో సభ్యత్వ నమోదు వేగవంతంగా జరుగుతున్నదన్నారు. ఆదివారం కరీంనగర్‌లోని 57వ డివిజన్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ఆయన, మాట్లాడారు. దేశవ్యాప్తంగా 25, 26న రెండ్రోజులు మెంబర్‌షిప్ కోసం ప్రత్యేక డ్రైవ్ చేయాలని పార్టీ నాయకత్వం నిర్దేశించిందని, ఈ క్రమంలో కరీంనగర్‌లో రెండు రోజులపాటు డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. కేరళ ప్రజలు బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని, కొంత మంది కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. తిరుపతి లడ్డూను కల్తీ చేయడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసం ఉందని, ప్రస్తుత ప్రభుత్వంలో తిరుపతి లడ్డూపై ఎలాంటి సందేహాలు వద్దన్నారు. టీటీడీలో అన్యమతస్తులకు చోటు కల్పించవద్దని, గతంలోనే ఈ విషయం పై ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తుజేశారు.

## మున్సిపల్ కమిషనర్‌గా వేణుమాధవ్ బాధ్యతల స్వీకరణ

కొత్తపల్లి, సెప్టెంబర్ 22 : కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్‌గా కట్ల వేణుమాధవ్ ఆదివారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన రమేశ్ డిప్యూటేషన్ రద్దు చేసి ఆయన సొంత మున్సిపల్ అయిన నిజాంపేటకు బదిలీ చేశారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వేణుమాధవ్‌కు కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్‌గా పుల్ అడిషనల్ ఇన్‌చార్జికి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ కావడంతో ఆయన బాధ్యతలు తీసుకున్నారు.

## గన్నేరువరం చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా ఏర్పాటు చేయాలి

గన్నేరువరం, సెప్టెంబర్ 22 : మండలకేంద్రంలోని ఊర చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లెల జగన్మోహన్ అన్నారు. మండలకేంద్రంలోని చెరువు కట్ట వద్ద ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెరువును సుందరీకరించి, నడక మార్గం ఏర్పాటు చేయాలన్నారు. బతుకమ్మ ఘాటును నిర్మించి, చెరును పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంతాల అంజిరెడ్డి, కొట్టె భూమయ్య, గొల్లపల్లి రవి కొట్టె నర్సయ్య పుల్లెల రాము, బొడ్డు రాకేశ్ దొగ్గలి రాజు కయ్యం శ్రీకాంత్ కొలుపుల అనిల్ మంగలారపు కృష్ణకాంత్, బొమ్మ శ్రీను మంగలారపు సాయి సందనవేణి ఐలయ్య, తిరుపతి పాల్గొన్నారు.

## సహకార బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

గంగాధర, సెప్టెంబర్ 22 : సహకార బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని మధురానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన తెలంగాణ అర్బన్ బ్యాంకు శాఖను కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తక్కువ వడ్డీ రేట్లతో రుణాలు అందించే సహకార బ్యాంకు సేవలను విస్తరించాలని సూచించారు. ఇక్కడ నాయకులు పుల్కం నర్సయ్య, వెలిచాల తిర్మల్‌రావు, జాగిరపు శ్రీనివాస్‌రెడ్డి, పుల్కం గంగన్న, రాజ్‌గోపాల్‌రెడ్డి, వేముల భాస్కర్, దాతు అంజయ్య, గంగన్న పాల్గొన్నారు.

## కురుమ సంఘం కార్యవర్గం ఏకగ్రీవం


కురుమ సంఘం కార్యవర్గం

తిమ్మాపూర్ రూరల్, సెప్టెంబర్ 22 : మండలంలోని పొల్లంపల్లి గ్రామ కురుమ సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుంటి తిరుపతి, ఉపాధ్యక్షులు పెద్ద శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి ఉప్పారపు కుమార్, సంయుక్త కార్యదర్శిగా గుంటి రవి, పాలకవర్గ సభ్యులు పెద్దికొమురయ్య, గుంటి బక్కయ్య, గుంటి తిరుపతి, ముత్త ఎల్లస్వామి, కోట కొమురయ్య, పెద్ది కొమరయ్య, పబ్బాల మల్లేశ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.




WANTED




★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774-AII

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




## టీఎన్జీవోల ఉద్యోగుల యూనియన్ నూతన కమిటీ

కొత్తపల్లి, సెప్టెంబర్ 22 : వ్యవసాయ మార్కెట్ కమిటీ టీఎన్జీవో ఉద్యోగుల యూనియన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ప్రత్యేక ఆహ్వానితులుగా టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణ్‌రావు హాజరు కాగా, ఎన్నికల పరిశీలకుడిగా ఎం కిరణ్‌కుమార్, హర్మీందర్‌సింగ్ వ్యవహరించారు. నూతన అధ్యక్షుడిగా సయ్యద్ హమీద్ అలీ, గౌరవాధ్యక్షుడిగా సయ్యద్ సిరాజుద్దీన్, ఉపాధ్యక్షుడిగా టీ రాజశేఖర్, ఏ లక్ష్మణ్, ఏ వరలక్ష్మి, కార్యదర్శిగా పీ రమణ, సంయుక్త కార్యదర్శులుగా ఎన్ సురేందర్, కే సురేందర్, ముఖ్య సలహాదారుడిగా ఎన్ మనోహర్, సలహాదారుడిగా కే భూమన్న, కోశాధికారిగా ఎం శ్రావణ్‌కుమార్, ప్రచార కార్యదర్శి పీ హరినాథ్, నిర్వహణ కార్యదర్శిగా సీహెచ్ ప్రేమ్‌కుమార్, సాంస్కృతిక కార్యదర్శిగా పీ శ్రీదేవి, సభ్యులుగా ఇంద్రసేనారెడ్డి, వెంకటనర్సయ్య, రాజేశం, కే సువర్ణ, డీ సాబీర్‌బాబా, ఎం మధుసూదన్, మణెమ్మ ఎన్నికయ్యారు.

## పిడుగుపాటుకు బర్రె మృతి

తిమ్మాపూర్, సెప్టెంబర్ 22 : మండలంలోని రామకృష్ణకాలనీలో శనివారం వర్షంతో పాటూ పడిన పిడుగుకు అలువాల గంగయ్య రైతుకు చెందిన బర్రె మృతిచెందింది. రోజూ లాగే ఉదయం వెళ్లిన రైతు కు మృతి చెంది కనిపించడంతో గ్రామస్తులకు సమాచారం అందించాడు. బర్రె విలువ సుమారు రూ.70 వేలకు పైనే ఉంటుందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నాడు.

## పారమితలో 'జోష్' వేడుకలు

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 22 : జిల్లా కేంద్రంలోని పారమిత విద్యాసంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల 'జోష్' వేడుకలు ఒక ఫంక్షన్ హాల్‌లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలను పారమిత విద్యా సంస్థలు చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాద రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పారమిత పాఠశాలల ఉపాధ్యాయులందరూ వివిధ నృత్యాలతో, పాటలతో, ఉపన్యాసాలతో, నాటికలతో అందరిని ఆకట్టుకున్నారు. ఇక్కడ డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేశ్, వీయూఎం ప్రసాద్, టీఎస్‌వీ రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, శ్రీకర్, కవితాప్రసాద్, శర్మిష్ఠ, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


తిమ్మాపూర్ రూరల్ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు


మానకొండూర్ : గురువులతో పూర్వ విద్యార్థులు

# విద్యార్థుల అ'పూర్వ' సమ్మేళనం

మానకొండూర్, సెప్టెంబర్ 22: మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 1992-93 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమేళనం ఆదివారం అలుగునూర్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జరుపుకున్నారు. ముందుగా ఆనాటి గురువులను సన్మానించారు. అనంతరం ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

**మన్నెంపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో..**

తిమ్మాపూర్ రూరల్: మండలంలోని మన్నెంపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 2011-12 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా గురువులను సన్మానించారు. అనంతరం ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

**ఇందుర్తిలో ..**

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005-2006కి చెందిన పూర్వ విద్యార్థులు అ పూర్వ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే పాఠశాల వేదికపై వంద మంది పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ముందుగా గురువులను ఆహ్వానించి, శాలువాతో సన్మానించారు.


**కేశవపట్నం హైస్కూల్‌లో..**

శంకరపట్నం మండలంలోని కేశవపట్నం హైస్కూల్‌లో 2003-04 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఓ పంక్షన్ హాల్‌లో కలుసుకున్నారు. ఆనాటి బాల్య స్నేహితులు చదువులతో పాటు ఆట, పాటలు, అల్లరి పనులన్నీ గుర్తు తెచ్చుకొని మనసు విప్పి మాట్లాడుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సన్మానించారు.


శంకరపట్నం : కేశవపట్నం స్కూల్‌లో ..

**జమ్మికుంటలో..**

జమ్మికుంట: పట్టణంలోని విస్‌డమ్ కాలేజీలో 1999-2001 ఇంటర్ (బైపీసీ) బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్థానిక డీఎమ్మార్ హాల్‌లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. 23 ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు తమ బాగోగులు, కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఇక్కడ విస్‌డమ్ యాజమాన్యం దబ్బెట రవీందర్, మల్లారెడ్డి, విజేందర్‌రెడ్డి, ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు, తదితరులున్నారు.


చిగురుమామిడి : ఇందుర్తిలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## సొసైటీలను ప్రక్షాళన చేయాలి

**గురుకులాల ప్రిన్సిపాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు**


ఎన్నికైన నూతన కార్యవర్గం

తిమ్మాపూర్, సెప్టెంబర్ 22 : రాష్ట్రంలోని అన్ని గురుకులాల సొసైటీలను ప్రక్షాళన చేసి, ఏకరూప పని విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ గురుకుల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రౌతు అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని వాగేశ్వరీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గురుకులకు కలిపి కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలన్నారు. అనంతరం మైనార్టీ విభాగం ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా కార్యవర్గాన్ని నియమించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా నిమ్మల జితేందర్, ప్రధాన కార్యదర్శిగా రంగు స్వప్న, ఉపాధ్యక్షులుగా వెంకటయ్య, జ్యోతి, సలహాదారుడిగా శ్రీధర్ నియామకమయ్యారు. అలాగే కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా పిడిశెట్టి సంపత్, మహిళా విభాగం కార్యదర్శిగా మోనికా, సలహాదారులుగా కుమారస్వామి, తిరుపతి, పలు శాఖల బాధ్యులుగా మనిజ్యోతి, ఉదయ్, పద్మ, విద్యాసాగర్‌ను ఎన్నుకున్నారు.

## చలో సంక్షేమ భవన్ విజయవంతం చేయాలి

కలెక్టరేట్, సెప్టెంబర్ 22 : సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సమస్యలపై స్పందించాలనే డిమాండ్‌తో సోమవారం నిర్వహించనున్న చలో సంక్షేమ భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సంక్షేమ హాస్టళ్ల పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ ఎం విజయ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని సంక్షేమ భవన్ ఎదుట చేపట్టనున్న భారీ ధర్నాకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని మంకమ్మతోటలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 23న హైదరాబాద్‌లోని సంక్షేమ భవన్ ఎదుట తలపెట్టిన భారీ ధర్నాకు హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులు విధిగా హాజరుకావాలన్నారు. వెగ్గలం రాజశేఖర్, జన్నూతల విశ్వేశ్వర్, యాదయ్య, రాజగోపాల్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పొదుపు సంఘం చేయూత

శంకరపట్నం, సెప్టెంబర్ 22 : మండలంలోని తాడికల్ గ్రామంలో ఇటీవల వేంకటేశ్వర పురుషుల పొదుపు సంఘం సభ్యుడు ఉప్పరి సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా అతడి కుటుంబానికి పొదుపు సంఘం తరపున జీవిత బీమా డబ్బులు అందజేశారు. ఆదివారం సంఘం కార్యాలయంలో మృతుడి భార్య, నామినీ పుచ్చకాయల తిరుమలకు సామూహిక బీమా-1, సామూహిక బీమా-2, అభయనిధి విపత్స హాయం కింద రూ. 70 వేల నగదు అందజేశారు. ఇక్కడ పొదుపు సంఘం అధ్యక్షుడు నరహరి రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు ఉప్పరి సంపత్, ఆడెపు ఎల్లయ్య, చమంతుల కుమారస్వామి, పూదరి మొగిలయ్య, బొమ్మదేని చంద్రమౌళి, ఆరెపల్లి ఓదెలు, కొత్త ఆనందరెడ్డి, పాండ్రాల శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యుడు పోలు రమేశ్, ఎండీ రఫీ, గణకుడు కొరిమి సారయ్య పాల్గొన్నారు.

## లడ్డూ కల్తీ కారకులపై చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్, సెప్టెంబర్ 22 : శ్రీవారి పవిత్ర ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీకి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, సైకాలజిస్ట్ దయాల ఓంప్రసాద్ డిమాండ్ చేశారు. అత్యంత ప్రీతిపాత్రమైన లడ్డూను కల్తీ చేయడంపై ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి భక్తులను తీవ్రంగా కలిచివేసిందన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించిన అప్పటి అధికారులను గుర్తించి, వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదివారం కోరారు.

## కుల గణన మార్చ్‌ను విజయవంతం చేయాలి

తిమ్మాపూర్ రూరల్, సెప్టెంబర్ 22 : ఈ నెల 25న సుందరయ్య పార్క్ నుంచి ఇందిరా పార్క్ వరకు కుల గణన మార్చ్‌ను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ పిలుపునిచ్చారు. మండలంలోని రేణిగుంటలో బీసీ సంక్షేమ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ఢిల్లీలో ఒక మాట గల్లీలో ఒక మాట విధానాన్ని మార్చుకోకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీలు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు సంపత్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మల్లేశం, రాకేశ్, చారి, గట్టు రాజు, శ్రీనివాస్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కఠినంగా శిక్షించాలి

తెలంగాణచౌక్, సెప్టెంబర్ 22 : టీటీడీ లడ్డూను కల్తీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ అదివారం డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఆలయాల్లో ఉన్నత ప్రమాణాలను పాటించేలా చర్యలు తీసుకోవాలని, భక్తుల మనోభావాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# నగరపాలక సంస్థ ఉద్యోగుల జేఏసీ నూతన కార్యవర్గం

కార్పొరేషన్, సెప్టెంబర్ 22 : కరీంనగర్ నగరపాలక సంస్థ ఉద్యోగుల నూతన జేఏసీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థలో పని చేస్తున్న అన్ని విభాగాల్లో పనిచేసే పర్మినెంట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఏకం చేస్తూ జేఏసీ ఏర్పాటు చేశారు. జేఏసీ గౌరవాధ్యక్షుడిగా రొడ్డ యాదగిరి, సలహాదారుడిగా టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, అధ్యక్షుడిగా నర్సయ్య, ఉపాధ్యక్షుడు బస్వ వెంకన్న, బండారి లక్ష్మణ్, పద్దిపెల్లి శంకర్ బాబు, ప్రధాన కార్యదర్శి లచ్చిరెడ్డి, కోశాధికారి అయూబ్ ఖాన్, సంయుక్త కార్యదర్శిగా విజయ్‌కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా సునీల్‌కుమార్, శ్రీధర్, చైతన్య, పర్శరాం, నీర్ల రేవంత్, సుంచు రాకేశ్ కుమార్, భాస్కర్, శేఖర్, రాచకొండా నాగరాజు, భజత్‌ను ఎన్నుకున్నారు. అనంతరం ఉద్యోగుల భద్రత విషయాలు, పలు సమస్యలను చర్చించారు. వేతనాలు పెంపు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు, మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందించడం, నగరపాలక సంస్థ ద్వారా బెన్ఫిట్స్ ఇప్పించడం, రిటైర్మెంట్ అయిన ప్రభుత్వ ఉద్యోగి సన్మాన సభ చేసి గౌరవ మర్యాదలతో ఇంటికి పంపించడం, కార్మికులతో సహా సెక్షన్‌లో ఉద్యోగుల పని బారం తగ్గించుట లాంటి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## 30న కామధేను సూపర్‌బజార్ వార్షిక మహాసభ

హౌసింగ్‌బోర్డుకాలనీ, సెప్టెంబర్ 22 : ది కరీంనగర్ సహకార కేంద్ర వినియోగదారుల స్టోర్స్ లిమిటెడ్ (కామధేను సూపర్‌బజార్) వార్షిక మహాసభ సమావేశం ఈ నెల 30న సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు బిజినెస్ మేనేజర్ ఈ వెంకటరాంరెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి సంఘ సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మానకొండూర్ రూరల్, సెప్టెంబర్ 22 : మండలంలోని ముంజంపల్లికి చెందిన కొత్తపల్లి జ్యోతి పదేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొం దుతూ ఈ నెల 16న మృతి చెందింది. ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను తెలంగాణ దివ్యాంగుల సంఘం నాయకులు పరామర్శించి, నిరుపేద కుటుంబం కావడంతో వారికి తెలంగాణ పట్టభద్రుల సంఘం వెస్కో ట్రస్టు తరపున రాష్ట్ర అధ్యక్షుడు మొగి లి లక్ష్మయ్య, కార్యదర్శి నందగిరి జగదీశ్వరాచారి రూ.10 వేల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. వెస్కో ట్రస్టు చైర్మన్ తాతారావు, ట్రస్టు యజమాన్యానికి సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతోపాటు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండాలి

తిమ్మాపూర్ రూరల్, సెప్టెంబర్ 22 : ప్రజలెదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అయ్యేలా బీజేపీ కార్యకర్తలు ముందుండాలని బీజేపీ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి అన్నారు. సభ్యత్వ నమోదు సందర్భంగా మండలంలోని గొల్లపెల్లి, నేదునూర్, లక్ష్మీదేవిపల్లి, వచ్చునూర్ గ్రామాల్లో శక్తి కేంద్ర సమావేశం ఏర్పాటు చేశారు. సీనియర్ నాయకులు కరివేద లక్ష్మీరెడ్డి, మేడిపల్లి జనార్దన్ రెడ్డి, కేతిరెడ్డి లక్ష్మీరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు ద్వారానే పథకాలు అందించాలి

తెలంగాణచౌక్, సెప్టెంబర్ 22 : భవన నిర్మాణ కార్మికులకు కార్మిక సంక్షేమ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలను అందించాలని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు చెందిన రూ. 2 వేల కోట్లు ప్రభుత్వం ప్రక్క దారి పట్టించిందని ఆరోపించారు. కార్మిక సంఘాల సమాచారం లేకుండానే ఒప్పందం ఎలా చేసుకుంటారని ప్రశ్నించారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీలను ఏర్పాటు చేయకుండా అధికారులు తాత్కారాం చేస్తున్నారన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో ఉంటున్న..

- నాకు మద్దతు తెలిపిన ట్రస్మా, అధ్యాపక సంఘాలకు కృతజ్ఞతలు
- మానేరు విద్యాసంస్థల అధినేత అనంతరెడ్డి

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 22 : 2025లో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లా అభ్యర్థిగా పోటీలో ఉంటున్నానని, ప్రైవేట్, ప్రభుత్వ ఉపాధ్యాయులకు పెద్ద సంఖ్యలో ఎన్‌రోల్ చేసుకొని తనకు మద్దతు తెలుపాలని మానేరు విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంత రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రస్మా, తెలంగాణ జూనియర్, డిగ్రీ కళాశాలల సం ఘాలు మద్దతులో రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉంటున్నట్లు పేర్కొన్నారు. బీజేపీ టికెట్ ఇచ్చినా ఇవ్వకున్నా ఎన్నిక బరిలో నిలిచి గెలిచితీరుతామని ధీమా వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ ఉపాధ్యాయ సంఘాలను అడ్డుపెటుకుని ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ టికెట్లు ఇస్తామని ఇవ్వలేదని, ఆ సమయంలో తాను ఎమ్మెల్సీ టికెట్ ఆశించి నష్టపోయానని చెప్పారు. సెప్టెంబర్ 30 నుంచి ఉపాధ్యాయ నియోజకవర్గానికి ప్రైవేట్ ఉపాధ్యాయులను ఓటర్లుగా చేర్పించేందుకు ఫారం 19ని పంపిణీ చేసి నింపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, బీ మధుసూధన్ రెడ్డి, కృపాదానం పాల్గొన్నారు.

## లింక్ కెనాల్ ద్వారా నీటి విడుదల


కెనాల్‌కు వెళ్తున్న వరదనీరు

గంగాధర, సెప్టెంబర్ 22 : మండలంలోని ర్యాలపల్లి వద్ద వరద కాలువ నుంచి కాకయతీ కెనాల్‌కు అధికారులు ఆదివారం నీటిని విడుదల చేశారు. వరద కాలువ నుంచి కాకయతీ కెనాల్‌కు నీటి తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లింక్ కెనాల్ ఏర్పాటు చేయగా, తాజాగా నీటిని విడుదల చేయడంతో పరవళ్లు తొక్కింది. ఇక్కడి నుంచి పెద్దపల్లి జిల్లా వరకు పంటలకు సాగు నీరు అందనుంది.

## పికాక్ రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం

రాంనగర్, సెప్టెంబర్ 22 : నగరంలోని రాజీవ్‌చౌక్‌లోని పికాక్ రెస్టారెంట్‌లో ఆదివారం అగ్నిపమాదం జరిగింది. ఉదయం 10 గంటల సమయంలో రెస్టారెంట్ తెరిచిన కొద్దిసేపటికే కిచెన్‌లో నుంచి ఆకస్మాత్తుగా పొగలు వచ్చి మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది స్థానికులు ఫైర్ స్టేషన్‌కు సమాచారమిచ్చారు. అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. కిచెన్ నుంచి బయటకు పొగ వెళ్లే చిమ్ని ఏర్పాటు చేసిన చోట మంటలు ప్రారంభమై వ్యాపించినట్లు అధికారులు గుర్తించారు. మంటలు ఆర్పడంతో ప్రమాదం తప్పింది.

## మానేరు డ్యాం ముంపు బాధితుల వినతి

హౌసింగ్‌బోర్డుకాలనీ, సెప్టెంబర్ 22 : లోయర్ మానేరు డ్యాం ముంపు గ్రామాల బాధితులు ఆదివారం కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురమల్ల శ్రీనివాస్‌ను కలిసి తమకు జీవో 98 ప్రకారం.. ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చొరవ తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. శ్రీనివాస్, అనిల్, టీవీ స్వామి, వేణు, సతీశ్, లక్ష్మణ్, రాజు, చిరంజీవి, చందు, లోయర్ మానేరు ముంపు గ్రామాల బాధితులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా సునీల్

గన్నేరువరం, సెప్టెంబర్ 22 : మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం సమావేశమై మండల మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన బొడ్డు సునీల్ గౌరవాధ్యక్షుడిగా పురంశెట్టి బాలయ్య, సలహాదారులుగా కటకం తిరుపతి, చిన్నాడి నగేశ్, ప్రధాన కార్యదర్శిగా మార్గం మల్లేశం, ఉపాధ్యక్షులుగా జంగిటి ప్రకాశ్, ఆకుల సంతోష్, కార్యదర్శిగా కయ్యం సంపత్, సహాయ కార్యదర్శులుగా తోట పవన్, గాదె వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా దొగ్గల జగన్, గాదె మల్లయ్య, భామండ్ల అంజయ్య, బరిగల శ్రీనివాస్, చిగురు సంజీవ్, మార్గం వీరస్వామి, సాయిని తిరుపతి, సాయిని సంతోష్, దొగ్గలి నరేశ్, కొట్టే తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, సెప్టెంబర్22 : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, కులగణన చేపట్టాలనే డిమాండ్ల తో ఈ నెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న కులగణన మార్చ్‌ను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనుకయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ చౌక్‌లో సోమవారం మార్చ్ సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీసీ, ప్రజా, కుల సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఆహ్వానం

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 22: జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ సెలక్షన్స్ హుజూరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నామని హుజూరాబాద్ ఎంఈవో కే శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ సొల్లు సారయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 23న అండర్ 17, 24న అండర్-14 బాలబాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీలో పాల్గొనే మండల కబడ్డీ జట్లు, వారి మండల ఫ్లాగ్‌తో సహా ఉదయం 9 గంటలకు హైస్కూల్ ప్రారంభానికి హాజరుకావాలన్నారు.

## వైద్య శిబిరానికి స్పందన

హుజూరాబాద్‌రూరల్, సెప్టెంబర్ 22 : మండలంలోని చెల్పూర్, తోకలపల్లి గ్రామాల్లో బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అదివారం ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. హనుమకొండ ఏకశిల, లక్ష్మి నర్సింహా దవాఖాన వైద్య బృందంతో సుమారు 3 వందల మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాల వికాస హుజూరాబాద్ సెంటర్ మేనేజర్ ఎండీ ఖాజీ బీ, కో ఆర్డినేటర్స్ లీలా, రజిత, వైద్యులు ఉన్నారు.

## 'జీవో 25ను రద్దు చేయాలి'

జమ్మికుంట, సెప్టెంబర్ 22 : ప్రభుత్వం జీవో నంబర్ 25ను వెంటనే రద్దు చేయాలని, ప్రాథమిక పాఠశాలలను రక్షించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరహరి, జమ్మికుంట జోన్ బాధ్యుడు ఏబూషి శ్రీనివాస్, నాయకులు సదానందం, వేణు, సంపత్, ఉమ, చంద్రశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం జీవో ప్రకారం.. సర్దుబాటు ప్రక్రియ మొదలు పెట్టిందని, ఈ జీవోతో ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉండే పరిస్థితులుంటాయన్నారు. ఎక్కువ మంది విద్యార్థులున్న పాఠశాలలో ఒకే ఉపాధ్యాయుడితో బోధన ఎలా సాధ్యమని ప్రశ్నించారు. జీవోను ఉపసంహరించుకొని, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక విద్యాహక్కును కాపాడాలన్నారు.

## యువజన, సైన్స్ మేళాకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తపల్లి, సెప్టెంబర్ 22 : జిల్లాస్థాయి యూత్ ఫెస్టివల్‌లో భాగంగా ఈ నెల 26, 27వ తేదీల్లో నిర్వహించనున్న యువజన పోటీలు, సైన్స్ మేళాకు విద్యార్థులు, యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా యువజన అధికారి వీ శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లోని 15-29 సంవత్సరాల వయస్సు కలిగిన వారిలో ఉన్న కళానైపుణ్యాలు, సాహిత్య పాటవాలను వెలికితీసేందు కు 8 అంశాలలో విద్యార్థులకు పోటీలు, సైన్స్ మేళాను అంబేద్కర్‌స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువతీయువకులు ఈ నెల 25లోగా తమ వివరాలను అంబేద్కర్‌స్టేడియంలో అందజేయాలన్నారు. వివరాలకు ఫోన్ నంబర్ 9640967 943ను సంప్రదించాలన్నారు.

## విద్యార్థులకు సన్మానం

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 22 : పట్టణంలోని న్యూకాకతీయ హైస్కూల్‌లో జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను నాయకులు ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ నెల 15న కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో హుజూరాబాద్‌కు చెందిన విద్యార్థులు పాల్గొని, ప్రతిభ చూపినట్లు కరాటే మాస్టర్ జలీల్ తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఎదగడానికి కరాటే ఎంతో ఉపయోగకరమన్నారు. కరాటే మాస్టర్ జలీల్‌ను అభినందించారు.

## కొండ చిలువ కలకలం..

గంగాధర, సెప్టెంబర్ 22 : మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్ కట్టపై కొండచిలువ కనిపించింది. రిజర్వాయర్ కట్ట ప్రక్కనే ఉన్న ఇంట్లోకి కొండచిలువ వెళ్తుండగా, స్థానికులు గమనించి హతమార్చారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నారాయణపూర్ రిజర్వాయర్ నిండడంతో సర్పాలు ఇండ్లలోకి వస్తున్నాయని, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.